మాలపల్లికీ, టౌనుకు నడుమ చెరువుకట్ట క్రింద పైరుగాలి 'రివ్వు' మంటూ, 'రాధా ?' అంటూ రాధమ్మను పిలుస్తోంది.

*         *         *

పిల్లగాలి పిలుపు విని రాధ మేలుకొంది. రాత్రి నడిజాముదాకా ఖుర్రకెక్కని చదువుతో పత మతమై పోయి, తీయని కలలతో, కలవరింతలతో సొమ్మసిల్లిపోయిన రాధమ్మ నిదురలేవగానే — తూరుపుదిక్కున అల్లుకొన్న అరుణరాగం, దూరాన మామిడి తోపులోనుంచి వినవస్తున్న పికరవం, మాలపల్లికీ టౌనుకు నడుమగా ఉన్న చెరువుకట్టమీదినుంచి తేలి వస్తూన్న పవన సందేశం —ఇవన్నీ ఆమెను మరింత కలవర పెట్టాయి. దూరాన కదలాడే పచ్చనిపైరును, ఆ పైరు గాలిలో జంటజంటగా చిలిపిగా గంతులువేస్తూ ఉన్న చిలుకాగోరువంకలను ఒకటి రెండుసార్లు చూచి రాధ సిగ్గుగా నవ్వుకుని, బద్ధకంతో ఒళ్ళు విరుచుకుంది

తోంది.

రాధ గబగబ పిరిచాప చుట్టి, తెరచివున్న పుస్తకాన్ని జాజిచెక్కల పెట్టెలోనికి గిరవాటు వేసి, పెరట్లోకి నడిచింది. ముఖం కడుక్కుని, తల దువ్వుకుని, క్రితం రోజు సాయంకాలం ఉతికి ఆరగట్టిన కెంపురంగు వాయిల్ చీర కట్టుకుంది. తల్లి మంగమ్మ కంచంలో పోసిఉంచిన చద్దన్నం తిని పెందరాళే స్కూలుకు బయలుదేరింది. వాకిట్లో తండ్రి మారయ్య పలకరించాడు.

"ఏమమ్మా ? ఇయ్యాలతో పరీక్ష అయిపోలేదూ ?"

"కాదు !" అంది రాధ, చెరువుకట్టవైపు చూస్తూ.

"ఏం చేస్తాం ? ఇంత వాళ్ళ గాదులే తల్లీ ! ఏదో ఉంటకాడికి నెట్టుకొచ్చినాను .... మన రాముణ్ణి తాసీల్దారు మనవాడేనంటలే ! ఎట్టాగైనా వాడి కాళ్ళుపట్టుకుని నిన్ను వాడిచేతుల్లో పెట్టేంతవరకు నాకు నిద్రపట్టదు" అని నవ్వుగా నవ్వాడు మారయ్య.

మాలపల్లికీ, టౌనుకు మధ్య దూరం ఆరు ఫర్లాంగులు. నడుమ ఒకటిన్నర ఫర్లాంగు పొడుగునా చెరువుకట్ట.

ఆ కట్టమీద నడవాలంటే రాధకు చాలా ఉల్లాసం. ఆమె రోజూ ఉదయంపూట—చదువుకోడానికి టౌనుకు వెడుతుంది. మధ్యాహ్నం అన్నానికి ఇంటికి వస్తుంది. మళ్ళీ — మిటమిటలాడే ఎండలో బడికి వెళ్ళి, సాయంత్రం తిరిగి వస్తుంది. ఆమె చదువంతా ఇల్లాగే గడిచింది. తన కతు చదువుకోవాలనిగాని, కూడదనిగాని నిశ్చితమై నటువంటి అభిప్రాయ మేదీ లేదు. తన తండ్రి ప్రోద్బలంచేతనే ఇంతవరకు చదివింది. చదువు మాన్పించమని, తన తమ్ముడు రాముడికి రాధ నిచ్చి పెళ్ళి చేయమని మంగమ్మ పోరు పెట్టినా మారయ్య పెడచెవినిపెట్టి, కూతురును చదివించాడు.

రాధ రోజూ ఎండలో ఇంటినుండి బడికీ, బడి నుండి ఇంటికీ తిరుగుతోంది. వేసవికాలంలో



రాధకు పైరుగాలి అంటే చాలా ఇష్టం. రాధమ్మంటే మాలపల్లిలో అందరికీ ఇష్టం. "మీ పల్లెలోకంతా చాలా అందంగా ఉన్నది ఎవర్రా ?" అని ఏ పేలెడు కుర్రవాణ్ణి అడిగినా వాడు చెప్పే సమాధానం :

"రాధమ్మొక్కతే !"

రాధమ్మ అందం, ఆకర్షణ — ఇవి సామాన్యమైన విషయాలు గావు. ఆశ్చర్యపడదగ్గవి. నిమ్మపండులాంటి శరీరచ్ఛాయ ఆమె అందంలో ఒక ప్రత్యేకత.

ఆమెలో ఉన్న మరో ప్రత్యేకత ఆమె చదువు. రాధ అంటే మాలపల్లిలో గౌరవం, సదభిప్రాయం, ఆదరం కలుగజేసేవి—ఆమె అందం, చదువు, నడవడి.

ప్రస్తుతం పబ్లిక్ పరీక్షలు జరుగుతున్నాయి. ఈనాటితో పరీక్ష ముగిసిపోతుంది. పరీక్షల ఉప్పెనలో రేయింబవళ్ళు చదివిచదివి రాధముఖం పాలిపోయి, కన్నులు వాలిపోయి, శరీరం నీరసించి పోయి — చూడటానికి మరింత ముద్దుగొలుపు

"తాసీల్దారు నా కొద్దు .... " అంది రాధమ్మ చిరుసిగ్గు మేళవించిన చిరుకోపాన్ని ప్రదర్శిస్తూ.

మంగమ్మ కంచంకడిగి పెరట్లో పారబోసి, కూతురుమాట విని "చూసినావా, చూసినావా ? .... ఈ పాడుచదువు మానిపించేసి, దీన్ని మా రాముడికిచ్చి ముడెట్టమంటే యిన్నావా ? ఇప్పుడు కలేక్రటు గావాలంటుంది. ఇద్దరూ ఏడవండి" అంటూ మారయ్యను ఎత్తిపొడిచింది.

"కలేక్రటు గాకపోతే వాడి జేజినాయన జేసుకుంటాడులే నా దొరసానిని. ఇంత చదువు చెప్పించి ఆ దున్నపోతుచేతిలో పెట్టమంటావా ? పోవోపో ! అంతా రాధమ్మ యిష్టం .... " అంటూ ఈసడించాడు మారయ్య.

"పోం ! నాకు కలెక్టరు గూడా వద్దు ..." అంటూ జడను వెనక్కు ఒక్క విసురువిసిరి స్కూలుకు బయలుదేరింది రాధ.

ఆ మాటకు మారయ్య గట్టిగా నవ్వుకుని ముడిసిపోయాడు.

*         *         *

మరీ దుర్భరం. కానీ ఆమెకు ఆ చెరువుకట్టపైన నడుస్తూంటే మాత్రం చాల ఆహ్లాదకరంగా ఉంటుంది. చిరుఅలలతో చిరుగాలాలు మ్రోగి నట్లు సవ్వడిచేసే చెరువు, కట్టపొడుగునా కాపుమీద చెట్ల చల్లని నీడలు, కట్టదిగువ ఏపుగా పెరిగిన చెరుకుతోటలు, గాలికి పట్టుచీరలా కదలాడే పచ్చని వరిచేలు, చెట్లమీద పిట్టల కలకలరవాలు, చెరువు ఇంకిపోయినప్పుడు కాలువలు తీసి, అలసిపోయిన ముఖాలతో గూడవేస్తూ కనిపించే పల్లెటూరి పడుచుదంపతులు — ఈ దృశ్యాలను ఆభరణాలుగా ధరించి కన్నులపండువు గొలిపే సస్యసుందరిని చూచి రాధ రోజూ మైమరచిపోతుంటుంది.

అన్నిటికన్నా ఆమెను ముగ్ధురాలిని జేసేవి రెండు : పడుచు పిల్లవాడు చిలిపిగా తన చెంప మీద గంధ మలదినట్లు కట్టమీదుగా వీచే పైరుగాలి ఆమెను పరవశింపజేస్తుంది. ప్రక్కన పొలాల్లో పనిచేసుకుంటూ పల్లెపాటలు పాడుకుంటోన్న రాముడి మధురస్వరం శ్రీకృష్ణుని




[illegible]
[illegible]
[illegible] పిల్లగారి [illegible]
[illegible]
[illegible]...

ఇంటిల్లిపాదికి ఆనందం చేకూర్చే

## ఆంధ్ర సచిత్ర వారపత్రిక

తప్పక చదవండి !

## లక్మె కృతమౌ సౌందర్యం




శ్రీగంటి చూపుల కాటుక నయనం, ఆకర్ష ణీయక లలాట తిలకం, సింధూర శృంగార మందార బంధుర మధురా ధరం, నిగ దుర ఋన సుమజాల పరిమళం. లక్మె టాల్ కమ్ పౌడర్ విరళిత శరీర నిర్మల శీతం పున సారతం !

లక్మె టాల్ కమ్ పౌడర్' రహితం, నారీ మణి శృంగారం సర్వ శూన్యం. ప్రాతః కాలపు స్నానానంతరం, శరీరమంతటా లక్మె టాల్ కమ్ పౌడర్ రాసుకొని పాయిగాలిపే దానిశీతం శరమగు పరి మళంబుతో రోజల్లా హాయిగాఉండగలరు.

సౌందర్యకరి

హిమబిందువు

# లక్మె

లక్మె ఒక టాటా ప్రోత్సాహితము

LKY-12T-TEL


# పైరుగాలి

మురళీరవంలా ఆమె హృదయాన్ని గిలిగింతలు పెడుతుంది.

రాముడు శ్రీరామచంద్రుడిలా నల్లగా ఉంటాడు. అతనిది—కాయకష్టం వలన మెలికలు దిరిగిన శరీరం. చిరుపెక్కిన కోలమొహంతో, సన్నని కోరమీసాలక్రింద పలువని పెదవుల మీద చిలిపినవ్వులతో, మనస్సుకు చక్కిలిగింతలు పెట్టే చూపులతో సుందరంగానే ఉంటాడు రాముడు.

రాముడు ఎక్కువగా చదువుకున్నవాడు కాడు. అయినా—సుమతీశతకం, కృష్ణశతకం మొదలైన వన్నీ రాగయుక్తంగా వల్లించేయగలడు. వీధినాటకంలో వీరబాహువంటి పాత్రలను చిందులు వేయించగలడు.

చెరువుక్రింది పొలాల్లో చాలాభాగం మునసబు కామయ్యగారిది. రాముడు మునసబుగారి పాలేరు. అతడెప్పుడూ ఆ పొలాలదగ్గరే ఉంటాడు. కట్టదిగువ అతని కొత్త గుడిసె ఉంది. అందులో అతడు, అతని ముసలితల్లి మాత్రమే ఉంటున్నారు.

రాధ బడికి వెళ్ళేటప్పుడు, తిరిగి వచ్చేటప్పుడు రాముడు ఆమెకు తటస్థపడుతూనే ఉంటాడు. ఆమెను పలకరిస్తూ ఉంటాడు. చదువును గురించిన వివరాలు అడుగుతూ ఉంటాడు.

నిత్యమూ శరీరకష్టంతో ఆరోగ్యంగా, ఉత్సాహంగా, అమాయకంగా కనిపించే రాముడంటే ఆమెకు చెప్పలేనంత అభిమానం. రాధ చదువుకున్నపిల్లే అయినా — ఆమె గ్రామీణ జీవితంలోని అందాన్ని, ఆనందాన్ని కాదనలేదు. యాసగా మాట్లాడటం, పల్లెటూరి పరిహాస ధోరణి ఆమె సహజాతాలు. వాటిని ఆమె మరచిపోలేదు—అందుకే ఆమె రాముణ్ణి 'మావా !' అంటుంది.

ఒకసారి రాధ బొట్టుపెట్టుకోవడం మరచిపోయింది. కట్టమీద రాముడు ఆమెను నిలువరించి, "బొట్టు పెట్టుకోలేదేం ?" అన్నాడు.

"లేదు మావా ! ఇంట్లో చాదు అయిపోయింది. దారిలో నువ్వు కనబడకపోతావా అని వచ్చేశాను" అంటూ పగలబడి నవ్వింది రాధ.

"నేను కనబడితేమాత్రం ?" అంటూ తెల్లబోయాడు రాముడు.

"నిన్ను చాది చుక్కబెట్టుకోవచ్చుగా ?" అంటూ మళ్లీ కిలకిలా నవ్వింది రాధ. రాముడు కూడా ఆమెతో శ్రుతికలిపాడు.

రాముడి పరిహాసధోరణి చాలా ముచ్చటగా ఉంటుంది. ఒకసారి రాధ చెరువుకట్టమీద గబగబ నడుస్తోంది. చెరువు ఎండిపోయింది. కట్ట దిగువ రాముడు మోటదోలుతున్నాడు. రాధను చూచి పాట అంకించుకున్నాడు :

"కట్టమీదా పోయేదానా—ఏతో
కమ్మలిస్తా వొస్తావంటే ?
గాలితోనా పోయేదానా—ఏతో
గాజులిస్తా వొస్తావంటే ? ...."

రాధ ఒక్క క్షణం నిలబడింది. గబగబ కట్ట దిగింది. రాముడిదగ్గరకు నడిచింది. రాముడు

తిన్నను అని—"ఏం ? ఇక్కడి కొచ్చావు ?" అన్నాడు.

"వొచ్చానుగా! మరి — కమ్మలూ, గాజులూ యియ్యి ...." అంది రాధ పెదవి మునివంటితో కరచిపట్టుకుని.

"ఇక్కడి కొస్తేనా ? మా యింట్లోకి రావాలి!"

"ఓ ! అట్లాగే ! మరి కమ్మలూ, గాజులూ యియ్యి ...."

"ఇంటికొస్తే సరిపోయిందా ? నట్టింట్లో కూర్చోవాలి !"

"జా ! అట్లాగే కూర్చుంటా ! యియ్యి !"

"కూర్చుంటే సరిపోయిందా ? మళ్లీ అక్కణ్నుంచి గడప దాటకూడదు ...."

"అయితే యింటికి గడప పెట్టకు. దాటనే దాటను !" అని నవ్వి, "నాకు టైమయింది బాబూ—నే వెళ్లాలి ...." అంటూ వెళ్లిపోయింది రాధ.

క్రితంరోజు సాయంకాలం రాధ పరీక్ష వ్రాసి తిరిగి వస్తోంది. పొలంగట్లవెంబడి ఎడ్లను మేపుతూన్న రాముడు "రాధమ్మోవ్" అన్నాడు. ఆమె ఆగింది. అతన్ని సమీపించింది.

"పరీక్షలైపోయినాయా ?" అన్నాడు రాముడు.

"రేపటితో ఆఖరైపోతుంది" అంది రాధ.

"రాధా ! నిన్ను చూస్తే నాకు చాలా సంతోషంగా ఉంటుంది. మన కులంలో యింత చదువు చదువుకున్న ఆడపిల్లను నే నింతవరకు చూడనే లేదు ఏం ? ఇంకా చదువుకుంటావా ? ...."

"ఏమో ! ఇంక మా అయ్యవల్ల గాదు. మానేస్తా."

"మానేయకే పిల్లా ! పట్నానికెళ్లి యింకా బాగా చదువు. నే నున్నాగా ? ఇప్పుడు నా దగ్గర అయిదువంద లున్నైన్. తీసుకో ! అవసరమైతే నీ చదువుకోసరం నిరుడు నేను కొన్న అరుగుంటల నేల కూడా అమ్మేస్తాను. భయపడకోకు ......"

రాధమనస్సు ఎందుకో వెన్నైపోయింది.

"వద్దు మావాఁ ! నాకు చదువుకుందామని లేదు ! .... మానేస్తా ! ...."

రాత్రంతా కలతనిదురలో రాధకు రాముడే కనిపించాడు. చదువుమీద దృష్టి నిలువలేదు.

ఎంత మంచివాడు రాముడు !

చదువు లేకపోతే నేం ? సంస్కారం లేకపోతేనేం ? హృదయ సంస్కారమే కదా నిజమైన సంస్కారం! ? .... రాముడిలో ఎంత అమాయకత్వం ?! .... తానంటే ఎంత ప్రేమ !

*　　　*　　　*

రాధ చెరువుకట్టమీదికి వచ్చింది. కానగచెట్ల కొమ్మల్లో పిచ్చుకలు చప్పుడులేకుండా కూర్చున్నాయి. దూరాన కోయిల పాడిపాడి నిశ్శబ్దంగా ఉండిపోయింది. పైరుగాలితో వేగం తగ్గిపోయింది. ప్రకృతి ఎందుకో స్తంభించిపోయినట్టుంది.

రాముడిపాట వినిపించలేదు. రాధ ఆగింది. ఇంకిపోతున్న చెరువులో బురదనీటిలో దిగి యిద్దరు ముగ్గురు కుర్రవాళ్లు చేపలు పడుతున్నారు. ఆకాశంలో రెండు గ్రద్దలు చక్కర్లు కొడుతున్నాయి. కట్టదిగువ కానగచెట్టు క్రింద కూర్చున్న రాముడు తలవంచుకుని ఏమిటో దీర్ఘంగా ఆలోచిస్తూ కనిపించాడు.

రాధ కట్ట దిగింది. రాముడి ప్రక్కన వెళ్లి నిలబడింది. రాముడు ఆమె రాకను గమనించలేదు.

"మావాఁ !"

రాముడు తల పైకెత్తాడు.

"ఏంటో ఆలోచిస్తున్నావే ?"

"ఏం లేదులే !"

"చెప్పరాదూ ?"

"నీతో చెప్పి ఏం లాభం ? నువ్వేమైనా ఆర్చే దానివా ? తీర్చేదానివా ? ...."

"నోరు మూసుకుని చెబుతావా ? నన్నెళ్లమంటావా ?" అంటూ కదలబోయింది రాధ.

"ఉండే పిల్లా ఉండు. నోరు మూసుకుని చెప్పమంటే ఎట్లా చెప్పను ? ...."

"ఏలాగో ఒకలాగా చెప్పు ...."

"నిన్న పొద్దుపోయినకాణ్ణుంచి ఈ పెళ్లికూతురొకటి వూడిపడి నన్ను ఉక్కిరిబిక్కిరి చేసి పారేస్తోంది ...." అన్నాడు రాముడు.

"ఏ పెళ్లికూతురు ?"

"అదే ! నే పెళ్లాడబోయే పెళ్లికూతురు."

"ఆ పెళ్లికూతురు ఎవరూ అంటా !"

"అదేమో నాకేం తెల్సు ?—పెండ్లి జేసుకోరా, నీ పెండ్లి చూసి చచ్చిపోతారా—అని నిన్న సందేళ మా అమ్మ గొడవజేసింది. ఎవర్ని పెళ్లాడదామా, పిల్ల ఎక్కడ దొరుకుతుందా — అని మా తంటా వచ్చిపడిందనుకో యిప్పుడు."

భార్య: నేను చక్కగా పాడుతూఉంటే మీరు కిటికీలో కూర్చుంటారెందుకండీ ?

భర్త: నిన్ను నేను కొట్టలేదు అని దోవనపోయేవారికి చెప్పటానికి.

డి. విశ్వరూపాచార్యులు

(కంచికచర్ల)

"పెళ్లికూతురు కావాలా నీకు ?" అని నవ్వుగా నవ్వింది రాధ. "అయితే చదువుకున్నపిల్లని దొరికితే చేసుకుంటావా ? ...."

"నాకొద్దు బాబూ ! దానికి స్నో డబ్బీలు, పౌడరు డబ్బీలూ, సిల్కు కోకలు నే నెక్కణ్ణుంచి తేగలను?" అన్నాడు రాముడు భయాన్ని అభినయిస్తూ.

"మరెలాంటిపిల్ల కావాలంటావు ?"

"నాతోబాటే పొలానికి రావాలి. నేను పొలంలో ఉంటే నాకు అన్నం పట్టుకురావాలి. నాకు వంకాయకూరంటే భలే యిష్టం. వంకాయ కూర వండడానికి క్షేమంగా తెలిసుండాలి. ఇంకా... ఇంకా... పెండ్లిజేసుకున్న ఏడాదికంతా అచ్చు నాలాంటి బుల్లోణ్ణి చంకకెత్తుకోవాలి. ఇన్ని షరతులకు ఎవరొప్పుకుంటారు ?" అన్నాడు రాముడు.

రాధ ఒక్కక్షణం ఊరుకుంది. మరుక్షణం చిరుసిగ్గుతో సంచలించింది. "తరువాత చెబుతాలే—అట్లాంటివాళ్లు కొందరు ఉన్నార్లే ! లేవ్ !" అంటూ గబగబ పొలంవైపు నడకసాగించింది.

దారిలో రెండు, మూడు దృశ్యాలు ఆమె మనస్సులో తీయని బాధను రేపాయి. చెరువు ప్రక్కన మడుగులోనుండి ఆలుమగలు పంట పొలంలోకి గూడ వేస్తున్నారు. ఒక మోటబావి గట్టున ఎడ్లను నిలిపి, పాలేరు ఒకడు భార్య అందించే చద్ది అన్నాన్ని జుర్రుకుంటున్నాడు. ఏపుగా పెరిగిన చెరకుదోట చుట్టూ — క్రొత్తగా పెండ్లి జేసుకున్న రైతు కుర్రవాడు తన పెళ్లాం వెంటబడి ఎకసెక్కాలాడుతున్నాడు. ఆ స్త్రీ అందరి మీదా రాధకు అసూయ కలిగింది.

*　　　*　　　*

రాధ చివరిపరీక్ష వ్రాసింది.

ప్రొద్దు పడమరకు తిరిగింది. పైరు పచ్చలను దాటుకుంటూ తన యింటివైపు నడిచిందామె. ఆ దారి ఎందుకో క్రొత్తగా ఉంది తనకు. చెరువుగట్టు సమీపిస్తున్న కొద్దీ సిగ్గు ఎక్కువౌతోంది. రాధ చెరువు గట్టెక్కింది. ప్రక్కకు ఒక దొంగచూపు చూచింది. కట్టదిగువ కానగచెట్టు క్రింద నీడలో చల్లగా కూర్చుని ఉన్నాడు రాముడు. రాధ గబగబ ముందుకు అడుగులు వేసింది. రాముడు "రాధా" అన్నాడు. ఆమె తిరిగి చూడలేదు. "ఇదిగో పిల్లా ! నిన్నే!" .... రాధ రెట్టింపు సిగ్గుతో వేగం హెచ్చించింది. రాముడు వెనుకనుంచి పరుగున వచ్చి ఆమె రెక్క పట్టుకున్నాడు.

"అబ్బ ! వొదులు ! వొదులూ !" అంది రాధ చిరుకోపంతో.

"తరవాత చెబుతానన్నావుగా ?"

"ఏమో—నాకు తెలీదు."

"చెబితేగాని కదలనియ్యను."

"అబ్బ ! ఏమిటిది ? ఎవరైనా చూస్తే ...."

"చెప్పు ! నాకు పనికొచ్చేపిల్ల ఉందంటావా ?"

"అదంతా నీ కెందుకులే ! నే చెప్పినట్టు చెయ్యి."

"ఏం చెయ్యమంటావు ?"

"మావాఁ ! నాకు పైరుగాలి అంటే చాలా యిష్టం. నువ్వు పైరుగాలిలాంటివాడివి .... నే నెట్లా చెప్పను ?....నీ దగ్గర డబ్బుందన్నావుగా? ఒక తాలిబొట్టు, ఓ మంచి పట్టుచీరా కొని పెట్టుకో !"

"అట్లాగే కొనుక్కుంటా! నా క్కావల్సిన పిల్లను చూపిస్తావా ? ...."

"అబ్బ ! నీ కెట్లా చెప్పాలో తెలీటంలేదు."

"చూపించకపోయావో — ఆ చీర నీకే చుట్టబెట్టి, ఆ బొట్టు నీ మెడకే కట్టేస్తా. తెలిసిందా ? ...."

"అందుకే—ముందు తాలిబొట్టూ, పట్టుచీరా కొను." అంటూ రాధ రాముడి బుగ్గను గట్టిగా చిదిమి కిలకిల నవ్వుతూ పరుగుతీసింది.

రాముడి మనస్సు తీయని తలపులతో నిండిపోయింది. అతని హృదయం వలపుపొంగుతో ఉరికిపోసాగింది. కానగచెట్టు నీడలోకి వచ్చాడు రాముడు. తలగుడ్డ విప్పి క్రింద పరుచుకుని మేను వాల్చాడు.

.... రాధ చెప్పినట్టే తాను తాలిబొట్టు చేయిస్తాడు. చక్కని పట్టుచీర కొంటాడు .... తరువాత ?

అతని కళ్లు మోయిగ్గా, బరువుగా వాలిపోయాయి.

★